




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
బుధవారం 30 జూలై 2025

## మెదక్ జిల్లాలో సమాచార హక్కు చట్టం

# పటిష్టంగా అమలు

- జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చొరవ అభినందనీయం.
- రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కితాబు.
- ప్రజలకు పారదర్శకత జవాబుదారీతనం ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలి.
- పౌర సమాచార అధికారుల అవగాహన సదస్సులో రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అధికారులకు సూచనలు.




మిగతా 8లో

## లైసెన్స్ సర్వేయర్ల ప్రాక్టికల్ పరీక్షలు

## పరిశీలించిన అదనపు కలెక్టర్



మిగతా 5లో

## అప్పులు చేసి కట్టిన మల్లన్న సాగర్ తో ఉపయోగం లేదు


- అది నిండాలంటే మళ్లీ ఎల్లంపల్లి నుండి నీళ్లు తేవాల్సిందే
- ఏ ప్రభుత్వం ఇవ్వని పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది
- సిద్దిపేట అభివృద్ధికి ౨౦ కోట్ల నిధులను కేటాయించాం

: జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: అప్పులు చేసి కట్టిన మల్లన్న సాగర్ తో ఉపయోగం లేదని, అది నిండాలంటే మళ్లీ ఎల్లంపల్లి నుండి నీళ్లు తేవాల్సిందేనని జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం నారాయణరావుపేట మండలం కేంద్రంలో రేషన్ కార్డుల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీలో ఆయన కలెక్టర్ హైమావతి, అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నాన్న అయిన గడ్డం వెంకటస్వామి 3 సార్లు సిద్దిపేట ఎంపీగా పనిచేసి 1973లో కేంద్ర మంత్రిగా ఉంటూ రేషన్ కార్డు పద్ధతిని తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఆయన వారసుడిగా తాను రేషన్ కార్డులను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. 809 మందికి మండల వ్యాప్తంగా కొత్త రేషన్కార్డులు అందిస్తున్నామని, పేద ప్రజలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రేషన్కార్డుల ద్వారా సరాఫరా చేసే సన్నబియ్యాన్ని పొంది ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇండ్లను అందించడం జరుగుతుందని, రాబోవు రోజుల్లో కూడా అర్హులందరికి ఇండ్లు అందించేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 లక్షల ఇండ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతుభరోసా, రైతురుణమాఫీ, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, బోనస్ వంటి ఎన్నో పథకాలు అందిస్తుందన్నారు. గత బిఆర్ఎస్ పథకంలో డబుల్ బెడ్రూంలు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సిద్దిపేట ఆర్డీవో సదానందం, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ద్వాదశదినకర్మ



కీ|| శే|| శ్రీ పేట్లోళ్ళ వెంకట నారాయణ రెడ్డి గారు

స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆషాడ బహుళ అష్టమి
తేది : 18-07-2025 శుక్రవారం రోజున స్వర్గస్థులైనారు.
తేది : 30-07-2025 బుధవారం నాడు
మద్యాహ్నం1:00 గ||లకు
గుడి బియ్యాలు జరుపబడును. కావున మీరు విచ్చేసి,
వారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని మనవి.

కీ|| శే|| శ్రీ పేట్లోళ్ళ వెంకట నారాయణ రెడ్డి గారు

కార్య స్థలము :
గోకుల్ గార్డెన్స్ కన్వెన్షన్ సెంటర్
ముంబై హైవే మల్కాపూర్ "X" రోడ్, సంగారెడ్డి

కుటుంబ సభ్యులు :
భార్య : పేట్లోళ్ళ భారతమ్మ
కుమారులు: పేట్లోళ్ళ మనోజ్ రెడ్డి
(Ex. MPP, Kondapur)
పేట్లోళ్ళ భాస్కర్ రెడ్డి
పేట్లోళ్ళ సంతోష్ రెడ్డి
తమ్ముడు: పేట్లోళ్ళ క్రిష్ణ రెడ్డి
(Advocate)
తమ్ముని కుమారుడు: డా||పేట్లోళ్ళ అభినందన్ రెడ్డి

మరియు బంధుమిత్రులు.

# పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా రెవెన్యూ ప్లాంటేషన్



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని తేర్ పోల్

## : ఎంపీడీవో సత్తయ్య యాదవ్

గ్రామంలో రెవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఎంపీడీవో సత్తయ్య యాదవ్ పరిశీలించారు. టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ కాజా పాషాతో కలిసి ఎంపీడీవో స్వయంగా మొక్కలు నాటి గ్రామస్తులకు పర్యావరణంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ు ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు ముందుకు రావాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలలోనూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణం అందించాలంటే నేడు మొక్కలు నాటటం అవసరమని స్పష్టం చేశారు.

# గ్రామాలలో స్వచ్ఛమైన త్రాగు నీటిని అందిస్తాం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) తాండ గ్రామంలో మంగళవారం మిషన్ భగీరథ నీటిపై తాండ ప్రజలకు అవగాహన కల్పించి నీటి పరీక్షలు నిర్వహించామని మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం జరుగుతుందని ప్రజలు మిషన్ భగీరథ నీరును సద్వినియం చేసుకోవాలని. గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లను ల్యాబ్ అధికారుల సమక్షంలో పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించామన్నారు. మిషన్ భగీరథ నీళ్లపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని తాండ వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రేమ,మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ మణికంఠ గౌడ్, జిల్లా ల్యాబ్ అసిస్టెంట్ సామయ్య,హెల్పర్ రామస్వామి,ఫీల్డ్ అసిస్టెంట్ కైలాష్,సుధాకర్ రెడ్డి,వాటర్ మెన్ నరేందర్, రవీందర్, అశోక్,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులను పి ఓ ఎస్ మెషిన్ ద్వారా మాత్రమే అమ్మాలి

రామాయంపేట మేజర్ న్యూస్ : డీలర్లు తప్పనిసరిగా ఎరువులను పిఓఎస్ మిషన్ ల ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని తప్పనిసరిగా రైతు యొక్క ఆధార్ కార్డు వివరాలను లేదా వారి వేలిముద్రలు తీసుకొని మాత్రమే విక్రయించాలని డీలర్లు ఎప్పటికప్పుడు స్టాకు వివరాలను సరి చేసుకోవాలని ఎరువుల లభ్యతను బోర్డుపైన ప్రదర్శించాలని ఎవరైనా ఎరువుల నియంత్రణ చట్టం 1985 అతిక్రమించినట్టయితే చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనారాయణ తెలిపారు మంగళవారం రామయంపేట మండల పరిధిలో పలు ఎరువుల





దుకాణాలను తనిఖీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు వివరాలను అందజేస్తూ తమ భూ విస్తీర్ణం తెలియజేయాలని దానికి అనుకూలంగా ఎరువులను అందజేయడం జరుగుతుందని తెలిపారు రైతులు తప్పనిసరిగా నియమిత సిఫార్సు మేరకే ఎరువులు వాడాలని మోతాదుకు మించి ఎరువులు వాడడం వల్ల చీడ పిడలు ఎక్కువగా సోకే అవకాశం ఉంది ముఖ్యంగా యూరియా వాడకాన్ని తగ్గించాల్సిందిగా రైతులకు కోరడం జరుగుతుంది.

# విద్యార్థుల్లో పుస్తక పఠనాన్ని అలవాటు చేసి

## విజ్ఞానాన్ని పెంపొందించాలి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: విద్యార్థుల్లో పుస్తక పఠనాన్ని అలవాటు చేసి విజ్ఞానాన్ని పెంపొందించాలని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. పాఠశాలలో గ్రంథాలయ నిర్వహణ తీరుపై ఉపాధ్యాయులకు కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ఉన్న గ్రంథాలయాలను క్రమ పద్ధతిలో నిర్వహించి విద్యార్థుల ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో కమిటీలను ఏర్పాటు చేసి ప్రతిరోజు ప్రతి తరగతికి కొంత సమయాన్ని ఇచ్చి విద్యార్థుల చదవడం తోపాటు చదివింది అర్థం చేసుకునేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల స్థాయి కనుగుణంగా పుస్తకాలు అందజేసి వారిలో నైపుణ్యాన్ని పెంపొందింపచేయాలన్నారు. గ్రంథాలయాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని పేర్కొన్నాడు. పాఠశాల గ్రంథాలయ నిర్వహణపై ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్లు పలు అంశాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్ పి సత్య కృష్ణ, సి అర్ పి సంతోష్ పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు . శిక్షణలో బెస్ట్ పార్టిసిపెంట్గా నిలిచిన బోబ్బాయి పల్లి ప్రధానోపాధ్యాయురాలు అశ్విని ఈ సందర్భంగా సత్కరించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామానికి చెందిన కంపె రాజు (35) గత మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీలం కనకరాజు మృతుని కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బి కనకరాజు, స్వామి,శ్రీకాంత్, పర్షరాములు,మల్లయ్య, యాదగిరి, పర్షయ్య, కనక రాజ్,తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ప్రారంభం కానున్న సెంట్రల్ బ్యాంక్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గల సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాత బ్రాంచ్ ను గ్రామంలోని మెయిన్ రోడ్డుకు తరలించడం జరుగుతుందని బ్యాంక్ మేనేజర్ కృష్ణ చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గత కొద్దిరోజులుగా పాత భవనంలో కొనసాగిన బ్యాంకును నూతన హంగులతో కొత్త భవనంలోకి తరలించడం జరుగుతుందని బ్యాంకు ఖాతా వినియోగదారులు గమనించాలన్నారు. రానున్న రోజుల్లో బ్యాంకు వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మసూద్ అలీ,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక ఎల్లమ్మ ఆలయంలో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున తరలి పుట్టలో పాలు పోసి ఎల్లమ్మ తల్లికి దూపదీప నైవేద్యాలతో మొక్కులు చెల్లించుకున్నారు. రామాయంపేట నిజాంపేట గ్రామ మండల ప్రజలకు నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం పూజారి లక్ష్మి ఆంజనేయులు గౌడ్, తాజా మాజీ ఎంపిటిసి లహరికిష్టారెడ్డి, గ్రామ మహిళలు పాతురి మంజుల వెంకటవ్వ,వర్ష,వాణి, కవిత,వర్షిని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం





చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులు చెట్లను నాటారు. నాటిన చెట్లను రక్షించడానికి ప్రతిరోజూ క్రమం తప్పకుండా నీరు పోసి కాపాడుతాం అని అందరు ప్రతిజ్ఞ చేసారు. ప్రతినెల ఒక సామాజిక కార్యకలాపాన్ని ప్రవేశపెట్టడం తమ పాఠ్యప్రాణాలికలో భాగమని ప్రిన్సిపాల్ జి. సంతోష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.యం. మధుసూదన్ రెడ్డి , ప్రిన్సిపాల్ జి. సంతోష్ ,డీన్. రవీందర్ రెడ్డి తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మాకు మద్యం మత్తు వారికి లంచాల మత్తు.
# మార్నింగ్ పూట మద్యం అమ్మకాలు... ఎక్సైజ్ శాఖ నిర్వాకం!




సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఒకవైపు ప్రభుత్వమే మద్యపాన నియంత్రణపై ప్రచారాలు చేస్తుంటే... మరోవైపు సంగారెడ్డి పట్టణంలో నిబంధనలకు తూట్లు పడుతున్నయి. పట్టణంలోని మెయిన్ రోడ్డుపై, ఐటిఐ ప్రక్కన ఉన్న 'రేణుక మాత వైన్స్' మద్యం దుకాణంలో గత వారం రోజులుగా ఉదయం 6.45 గంటలకే మద్యం విక్రయాలు ప్రారంభమవుతున్నాయి. ఇది ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం.

సాధారణంగా మద్యం షాపులు ఉదయం 10 గంటల తర్వాత మాత్రమే తెరిచేందుకు అనుమతి ఉండగా, ఈ షాపులో పట్టపగలే విక్రయాలు జరుగుతున్నాయంటే... ఎక్సైజ్ శాఖ ఏం చేస్తోంది అన్నదే ప్రశ్న. అధికారుల కార్యాలయం కూతవేటు దూరంలో ఉన్నా చర్యలేదంటే, బాధ్యత ఎవరిది?

**సమాచారం ఉంది... చర్యలేదెందుకు?**

స్థానికులవైద నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, ఈ అక్రమ విక్రయాలపై ఎక్సైజ్ SI, CIలకు పూర్తిగా సమాచారం ఉన్నా, ఇప్పటివరకు ఒక్క చర్య కూడా కనిపించలేదు. సమాచారం ఫుల్... కానీ చర్యలు నిల్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

"మాకు మద్యం మత్తు... వారికి లంచాల మత్తు" అంటూ స్థానికులు అధికారులపై బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. రోజూ ఉదయం 6:45కే షాపు తెరిచే విషయం వీడియో రూపంలో సాక్ష్యాలతో కూడి ఉన్నా, అధికారులు గాలికొదులుగా వదిలేస్తున్న తీరు తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

**ఎక్సైజ్ శాఖ చేతులెత్తేసిందా?**

ప్రభుత్వ నిబంధనలను పాటింపజేయాల్సిన బాధ్యత ఎక్సైజ్ శాఖదే. కానీ ఇప్పటి పరిస్థితి చూస్తే, అక్రమాలు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నా, చర్యలేమి క్షమించలేనిది. సంగారెడ్డి పట్టణ ప్రజలు, సామాజిక కార్యకర్తలు, బాధ్యత కలిగిన అధికారులు ఈ విషయంపై స్పందించాలని, అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా నాగుల చవితి ఉత్సవాలు

కొల్చారం మేజర్ న్యూస్ :  మెదక్ జిల్లా కొల్చారం మండలంలో ఘనంగా నాగుల చవితి ఉత్సవాలు భక్తులతో రద్దీగా దేవాలయాలు ఈ ఏడాది శ్రావణ శుక్ల పంచమి జులై 29వ తేదీ. అంటే మంగళవారం వచ్చింది. మంగళవారం శివాలయంలో మరియు నాగుల విగ్రహాలకు పూజలు చేసి పుట్టలో పాలు పోసి నాగ దేవతలను ఆరాధిస్తారు నాగుల  విగ్రహాలకు భక్తి శ్రద్ధలతో పూజిస్తారు.శ్రావణ మాసం అంటేనే శుభకరం. మంగళకరం. అలాంటి మాసంలో పర్వదినాలు చాలా ఉన్నాయి. ఈ మాసంలో వచ్చే తొలి పండగ నాగ పంచమి. ఈ ఏడాది శ్రావణ శుక్ల పంచమి జులై 29వ తేదీ..అంటే మంగళవారం వచ్చింది. కొల్చారం మండల కేంద్రంలో నీ మఠం శివాలయం లోని నాగేశ్వరునివి పూజించి పుట్టలో పాలు పోసి అనంతరం శివలింగానికి అభిషేకాలు పూజలు ఘనంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజా కార్యక్రమా నిర్వహించారు శివాలయం లోని మురళి పంతులు పూజలు



నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో వనమాల రాణి ముత్యం మానస బొజ్జ విజయ లక్ష్మి తదితరులు పూజలు ఘనంగా నిర్వహించారు.

# జోగిపేట, వట్ పల్లి పోలీసు స్టేషన్లపై ఆకస్మిక తనిఖీ



సంగారెడ్డి మేజర్ న్యూస్ :  జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్  మంగళవారం నాడు జోగిపేట, వట్ పల్లి పోలీసు స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశాడు. ఈ సందర్భంగా స్టేషన్ల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల స్థితిగతులపై సమీక్ష చేపట్టాడు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు నియమిత పరిమితిలో ఉండాలన్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా విచారించాలంటూ ఎస్‌హెచ్‌ఓలకు సూచనలు చేశాడు. దర్యాప్తులో స్పష్టత అవసరమైతే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సూచించాడు. సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కంప్యూటర్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నాడు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, నేరాల నివారణలో పోలీసుల హాజరు కనిపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించాడు. ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్ లాంటి నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించాడు. డయల్-100 కాల్స్‌కు త్వరితంగా స్పందించాల్సిన అవసరం ఉందని, తొందరగా నేరస్థలానికి చేరుకుంటే నేర తీవ్రత తగ్గించవచ్చని వివరించాడు. సిబ్బంది స్టేషన్ హెడ్ క్వార్టర్ పరిధిలో ఉండాలని, దూర ప్రాంతాల నుంచి ప్రయాణించడం ప్రమాదకరమని చెప్పాడు.

సిసి కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలన్నారు. స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలను ప్రోత్సహించాలి. ముఖ్యంగా డాబాలు, పెట్రోల్ బంకులు, విద్యాసంస్థల వద్ద సిసి కెమెరాల ఏర్పాటు కోసం యాజమాన్యాలకు సూచనలు ఇవ్వాలన్నారు.



# కోతుల నుంచి రక్షించండి మహాప్రభో
## అధికారులకు జిన్నారం మండల ప్రజల విజ్ఞప్తి



జిన్నారం మేజర్ న్యూస్:అసలే కోతి ఆపై వనం విడిింది. జనంలోకి వచ్చింది నీ ఊరొచ్చా నీ చేను కొచ్చా నీ ఇంటికి వచ్చా అంటున్నది. ఇప్పటికే ఊర్లో సెటిల్ అయింది. టౌనులోను టెంట్ వేసింది. కాయలు పనిలే కాదు మనుషుల్లాగే జంక్ ఫుడ్ తింటున్నది. నాన్ వెజ్ రుచి మరిగింది. ఇంటింతై కోతింతై అన్నట్లు కోతుల జనాభా అంతకంతకు పెరుగుతున్నది. జిన్నారం మండల కేంద్రంలో కోతులు సృష్టిస్తున్న అరాచకం అంతా ఇంతా కాదు. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్న తలుపులు తీసుకొని ఇండ్లలోకి దూరుతున్నాయి. సంచులు డబ్బాలు అన్నం గిన్నెలు ఇలా ఏది దొరికితే అది ఎత్తుకెళ్తున్నాయి. బట్టల్ని చించేస్తున్నాయి. వస్తువులను చిందర వందర చేస్తున్నాయి. కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ మనుషులపై దాడి చేస్తున్నాయని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కోతుల బెడద నానాటికి జటిలంగా మారుతుందని ప్రజా సమస్యలను పట్టించుకునే వారే లేకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని జిన్నారం మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా విస్తరిస్తున్న కోతులను అరికట్టి సమస్యను పరిష్కరించాలని మండల ప్రజలు ప్రత్యేక అధికారులను కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి
## : బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్



మద్దూరు/మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు మోకు ఉదయ్ రెడ్డి అధ్యక్షతనగా స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామానికి అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న ప్రతిభివృద్ధి బీజేపీ ప్రభుత్వం గ్రామపంచాయతీకి నేరుగా నిధులు పంపించడం వల్లనే అభివృద్ధి చెందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేసేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు బియ్య రమేష్, బొంగోని బాలు, సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి రాపాక బుచ్చిరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మనోజ్ కుమార్, రామకృష్ణారెడ్డి, మండల నాయకులు రవీందర్ రెడ్డి, వీరయ్య, గోవింద చారి, ఉపేందర్, ఐలయ్య, శరత్, రమేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బైండోవర్ ఉల్లంఘనలో బెల్లం వ్యాపారికి
## యాభై వేల జరిమానా

హుస్నాబాద్ మేజర్ న్యూస్ :  హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అక్కన్నపేటకు చెందిన బింగి శారద, భర్త:  చంద్రమౌళి గతంలో అక్కన్నపేట తహసీల్దార్ ముందు బైండోవర్ అయి, ఇటీవల గుడుంబా తయారీదారులకు బెల్లం, పట్టికలు సరఫరా చేస్తూ పట్టుబడి బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు, అక్కన్నపేట తహసీల్దార్ అనంతరెడ్డి ఆదేశాల మేరకు యాభై వేల జరిమానా విధించారని హుస్నాబాద్ ఎక్సైజ్  సీఐ పవన్ మంగళవారం తెలిపారు. ఈ ప్రక్రియలో హుస్నాబాద్ ఎక్సైజ్ ఎస్సైలు రూప, దామోదర్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. స్టేషన్ పరిధిలో ఎవరైనా గుడుంబా తయారీ, రవాణా, అమ్మకం చేసినా మరియు గుడుంబా తయారీదారులు బెల్లం పటికలు సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని, అప్పటికీ మారకపోతే పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# బెట్టింగ్స్, ఆన్లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించండి : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

## జోగిపేట, వట్ పల్లి పోలీసు స్టేషన్ల ఆకస్మిక తనిఖీ

అందోల్ మేజర్ న్యూస్: బెట్టింగ్, ఆన్లైన్ గేమ్ లపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. మంగళవారం జోగిపేట పోలీస్ సర్కిల్ పరిధిలోని జోగిపేట, వట్పల్లి పోలీస్ స్టేషన్లో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. స్టేషన్లో ఉన్న పెండింగ్ కేసులు, స్టేషన్ పరిశుభ్రత, రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్ లో ఉండాలని, ప్రతి ఫిర్యాదును క్లుప్తంగా విచారణ చేపట్టాలని ఎస్ హెచ్ ఓ లకు సూచించారు. ఇన్వెస్టిగేషన్ లో ఎలాంటి సందేహాలున్న ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అన్నిరకాల విధులను చేయగలిగే విధంగా, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికతను అందించుకోవాలన్నారు. ప్రతిరోజు విజిబుల్






పోలిసింగ్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ మన చుట్టూ జరుగుతున్న నేరాలు, డయల్-100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని, తొందరగా నేరస్థలానికి చేరుకున్నట్లయితే నేరం తీవ్రతను తగ్గించడానికి అవకాశం ఉంటుందన్నారు. సిబ్బంది, అధికారులు స్టేషన్ హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని దూరప్రాంతాలకు నుండి ప్రయాణం ప్రమాదకరం అన్నారు. నేరాల నియంత్రణ, జరిగిన నేరాలను ఛేదించడానికి ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛందంగా సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చేల చూడాలని, డాబాలు, పెట్రోల్ పంపులు, విద్యాసంస్థలలో సిసి కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా యాజమాన్యాలకు సూచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీ ఐ అనిల్ కుమార్, ఎస్ ఐ పాండు గౌడ్ లు ఉన్నారు.

# పాఠశాలలో భవనం స్లాబ్‌లో ఉన్న కరెంటు స్తంభం తొలగింపు

- ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుతో 24 గంటల్లో పరిష్కరించిన తాసిల్దార్ అశోక్





Request Letter

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని మారేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని గత సంవత్సరం నిర్మించారు. అయితే భవన నిర్మాణ సమయంలో విద్యుత్ కరెంటు స్తంభాన్ని స్లాబ్‌లోనే కలిపి కాంట్రాక్టర్ నిర్మాణం పూర్తిచేశాడు. స్కూల్ ప్రాంగణంలో విద్యార్థుల రాకపోకల మధ్య స్తంభం ఉండటం ప్రమాదకరమని గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇటీవల సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును 24 గంటల లోపే స్పందించిన తహసీల్దార్, విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి స్కూల్ ప్రాంగణంలో ఉన్న ప్రమాదకర స్తంభాన్ని పూర్తిగా తొలగించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ వేగవంతమైన చర్యపై సంతోషం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. తహసీల్దార్ అశోక్ తీసుకున్న తొందర నిర్ణయం ప్రశంసనీయం అని అభిప్రాయపడ్డారు.

# సెల్ ఫోన్ దొంగల అరెస్ట్

- అమాయకులే లక్ష్యంగా ఫోన్ల దోపిడీ -గూగుల్ పే, ఫోన్ పే లలో ఉన్న డబ్బులు మాయం -నిందితులను పట్టుకొని అరెస్టు చేసిన సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:అమాయకులే లక్ష్యంగా ఫోన్ల దోపిడీ కి పాల్పడుతూ అందులోని గూగుల్ పే, ఫోన్ పే లలో ఉన్న డబ్బులను మాయం చేస్తున్న నిందితులను పట్టుకొని అరెస్టు చేసినట్లు సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను తెలిపారు. మంగళవారం రూరల్ సీఐ ఆఫీస్ లో రూరల్ ఎస్ఐ రాజేష్, చిన్నకోడూర్ ఎస్ఐ సైఫ్ అలీ లతో కలసి కేసు వివరాలను ఆయన తెలిపారు. నిజాంబాద్ జిల్లా భీమ్ గల్ మండల కేంద్రానికి చెందిన చెట్టు మహేష్ హైదరాబాదులో అమాయకులను టార్గెట్ గా చేసుకొని వారి సెల్ ఫోన్లను దొంగలించి అమ్ముకొని జల్సాలు చేసేవాడు. అతన్ని మెహదీపట్నం పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపగా, జైలు నుండి విడుదలైన అతను సిద్దిపేట పట్టణంలో అతనికి వరుసకు బావ అయిన కావడి అశోక్ వద్దకు వచ్చి, అశోక్ తో పాటు అతని చిన్నమ్మ కొడుకులు గారడి గోపి, ప్రశాంత్ లతో కలిసి కూలి పనికి వెళ్లేవాడు. నలుగురు ఆ డబ్బులతో జల్సాలు చేసేవారు. కాగా వచ్చిన డబ్బులు జల్సాలకు సరిపోకపోవడంతో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో మహేష్ తాను హైదరాబాదులో చేసిన సెల్ ఫోన్ దొంగతనాల విషయాన్ని వారి ముగ్గురికి వివరించి, వారితో కలిసి సిద్దిపేట పాత బస్టాండ్ లో అమాయకులను టార్గెట్ గా చేసుకొని, వారు ఫక్షన్ పాస్వర్డ్ ఓపెన్ చేసిన సమయంలో చూసి, ఆ ఫోన్లను దొంగతనం చేసి వాటి లాక్ లను ఓపెన్ చేసి, ఆ ఫోన్లో నుండి ఇతరులకు డబ్బులను పంపి, తమకు అత్యవసరం ఉన్నాయని



చెప్పి వారి దగ్గర నగదు తీసుకునేవారు. అలా హైదరాబాద్ కు చెందిన ఓ వ్యక్తి ఫోన్ ను దొంగతనం చేసి, అందులో ఉన్న 70వేలను, మరో వ్యక్తి ఫోన్ లో ఉన్న75 వేలను ఇతరులకు పంపి మళ్లీ డబ్బులు తీసుకున్నారు. ఈనెల 28న వారు మళ్లి డబ్బుల కోసం వెళ్తున్న క్రమంలో మెదక్ రూట్ లో వెళ్తుండగా రూరల్ పోలీసులు వారి వాహనాన్ని ఆపగా, వారు పారిపోయేందుకు ప్రయత్నించారు. వారిని పట్టుకుని విచారించగా ఫోన్ల దొంగతనం, డబ్బులు మాయం చేసినట్లుగా ఓప్పుకోవడంతో వారి వద్ద నుండి50 వేల రూపాయలతో పాటు, మారుతి కారు, సెల్ ఫోన్ ను స్వాదీనం చేసుకుని వారిని జ్యూడీషియల్ రిమాండ్ కు పంపినట్లు సీఐ తెలిపారు.

# ముఖచిత్ర ఆధారంగా పింఛన్ల పంపిణీ



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మక్త లక్ష్మాపురం గ్రామంలో మంగళవారం చేయూత పింఛన్లు పంపిణీ ఫేస్ రికగ్నైజింగ్ సాఫ్ట్వేర్ ద్వారా చేపట్టారు. ఇప్పటివరకు వేలిముద్రల ద్వారా అందించిన పింఛన్లను ఇకనుంచి ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా అందించనున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో షాకీర్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిపిఎం మాణయ్య, పంచాయతీ సెక్రెటరీ రాజ్కుమార్ షెట్కార్ పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

## పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించిన మహిళలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంతో పాటు గడ్డపోతారం, బొల్లారం మున్సిపాలిటీలలో మంగళవారం నాగుల పంచమి పర్వదిన వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా శివాలయం దగ్గర ఉన్న పుట్టల వద్దకు వెళ్లి మహిళలు కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. నాగదేవత కరుణాకటాక్షాలతో కుటుంబ సభ్యులంతా చల్లగా ఉండాలని పూజలు చేశారు. మహిళలు పసుపు కుంకుమలు ఇచ్చిపుచ్చుకున్నారు. పుట్టల వద్ద పెద్ద సంఖ్యలో మహిళలు రావడంతో సందడి నెలకొంది. కార్యక్రమంలో మహిళలు, కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



మద్దూరు/మేజర్ న్యూస్: పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో బూరెల రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇటీవల కురిసిన అధిక వర్షాల నేపథ్యంలో పత్తి పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. పత్తి పంటలు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించినట్లు తెలిపారు. పత్తి పంటలలో వర్షాల కారణంగా మీరు నిలిచిన పొలాల్లో పత్తి మొక్కలు చనిపోయే అవకాశం ఉంటుందని దానికి ఒక లీటర్ నేటికీ మూడు గ్రాముల కాపర్ యాక్సిప్ క్లోరైడ్ కల్పి చెట్టు మొదట్లో స్ప్రే చేసుకోవాలని రైతులకు సూచించారు. పచ్చ దోమ పెనుబంక ఆశించే అవకాశం ఉంటుందని దాని నివారణకు ఎకరానికి 250 ఎమ్మెల్ చొప్పున ఇమిడా క్లోప్రిడ్ మందులు పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు కనకయ్య జీవన్ ఏఈఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గోవా మద్యం పట్టి వేత : కారుతో పాటు 162 మద్యం బాటిళ్ల సీజ్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : సర్పంచి ఎన్నికలు త్వరలో రానున్నాయి. ఎన్నికల్లో పోటీ చేయాలంటే మాత్రం ఇప్పటి నుంచి గ్రామస్థులను, ఓటర్లను కాకా పట్టక తప్పదు. ఈ అలోచలను మదిలో పెట్టకొని కుటుంబ సభ్యులతో గోవాకు వెళ్లారు. అక్కడ గోవా అంతటా పర్యాటించారు.కారులో వెళ్లిన కుటుంబం పెద్ద అడిసెపల్లి నల్లగొండ జిల్లాకు బయలుదేరారు. తిరుగు ప్రయాణం లో ఏకంగా 162 మద్యాం బాటిళ్లను తక్కువకు వస్తున్నాయని కొనుగోలు చేసుకొని కారులో నింపుకొని వస్తున్న సమయంలో పక్కా సమాచారం అందుకున్న డిటిఫ్ ఎస్సై హన్మంతు సింబ్బంది కలిసి జహీరాబాద్ చీరాగ్‌పల్లి ఎక్సైజ్ చెక్‌పోస్టు తనిఖీలు నిర్వహించి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.పట్టుకున్న నమస్తే విలువ రూ. 1.50 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు.మద్యాంతోపాటు కారును కూడ సీజ్ చేశారు. 112 పుల్ మద్యాం బాటిళ్లు ,50 బాటిళ్లు 330 ఎంఎల్ బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ లిక్కర్ కేసులో జయంత్ రెడ్డి అనే వ్యక్తి అరెస్టు చేయబడినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం తెలిపారు .ఈ దాడిలో డీటీఎప్ సంగారెడ్డి టీమ్, జీహీరాబాద్ ఎక్సైజ్ స్టేస్ టీమ్, జహీరాబాద్ చెక్‌పోస్టు టీమ్ పాల్గొన్నారు. గోవా మద్యం బాటిళ్లను పట్టు కున్న టీమ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం, మెదక్ డిప్యూటి కమిషనర్ జె.హరి కిరణ్, ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ చంద్‌లు అభినందించారు.

# పి ఎం సి పథకం ద్వారా ఎంపికైన పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఎంశ్రీ పథకం ద్వారా ఉత్తమ పాఠశాలగా ఎన్నికైన శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. దేశ వ్యాప్తంగా పిఎం శ్రీ ద్వారా ఎంపికైన పాఠశాలలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారు వర్చువల్ మోడ్ లో జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉత్తమ పిఎం శ్రీ పాఠశాలగా తెల్లాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేయడం గర్వంగా ఉందన్నారు. తెల్లాపూర్ ఉన్నత పాఠశాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. హాజరైన మండల విద్య అధికారి పీపీ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మల్లారెడ్డి, పాక్స్ చైర్మన్ బుచ్చిరెడ్డి, రాగం దేవేందర్ యాదవ్, హెడ్ మాస్టర్ భాస్కర్, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, తదితరులు.

# లైసెన్స్ సర్వేయర్ల ప్రాక్టికల్ పరీక్షలు పరిశీలించిన అదనపు కలెక్టర్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లాలో లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకం కోసం మంగళవారం నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షల కేంద్రంను జిల్లా అదనపు (రెవెన్యూ ) కలెక్టర్ మాధురి పరిశీలించారు. సంగారెడ్డి తార ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకం మంగళవారం థియరీ, ప్లాటింగ్, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను అదనపు కలెక్టర్ మాధురి ప్రత్యక్షంగా పర్యవేక్షించారు . మొత్తం 160 మంది అభ్యర్థులకు



గాను 127 మంది అభ్యర్థులు పరీక్షల హాజరయ్యారు. 33 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోజిల్లా సర్వే ల్యాండ్ రికార్డు సహాయ సంచాలకులు ఐనేష్, జిల్లాలోని నాలుగు డివిజన్ల డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయ-ర్లు పాల్గొన్నారు.








# కలెక్టర్ ను కలిచిన సబ్ కలెక్టర్

సంగారెడ్డి మేజర్ న్యూస్...సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ డివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నియమించిన సబ్ కలెక్టర్ ఉమా హారతి మంగళవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య గారిని
మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్‌కు మొక్కను బహూకరించి శుభాకాంక్షలు అందుకున్నారు.కలెక్టర్ ప్రావిణ్య ఆమెకు సబ్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# ఓవైపు నోటీసులో మరోవైపు అక్రమ నిర్మాణాలు

- శ్రీరిధి రఘునాథ్ డెవలపర్స్ వెంచర్ పై అధికారుల మౌనమేల
- నోటీసులు జారీ చేసిన ఆగని పనులు
- చట్టానికి వ్యతిరేకంగా పనులు చేస్తున్న శ్రీరిది రఘునాథ్ డెవలపర్స్ వెంచర్





కొండాపూర్ మేజర్ న్యూస్ : పంచాయతీ అధికారులు అక్రమ నిర్మాణాలు ఆపాలని ఓ వైపు నోటీసులు జారీచేస్తే మరోవైపు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామ శ్రీరిది రఘునాథ్ డెవలపర్స్ వెంచర్లో అనుమతులు లేకుండా అక్రమంగా భారీ ప్రహరీ గోడ నిర్మించినందుకు వార్తాపత్రికలలో ప్రచురించిన తర్వాత పంచాయతీ అధికారులు అక్రమ నిర్మాణ పనులు ఆపేయాలని నోటీసులు జారీ చేసిన పంచాయతీ అధికారులతో, నోటీసు మాకేం పని అన్నట్లు మొండి వైఖరితో అక్రమ నిర్మాణాలు చేపట్టి వెంచర్ పూర్తి నిర్మాణాలు, అనుమతులు రాకముందే రంగురంగుల బ్రోచర్లు తయారుచేసి కొనుగోలుదారులకు అమ్మచూపుతున్నారు.

**అధికారుల మౌనం ఎందుకు ?**

కళ్ళకు కట్టినట్టు మనసాన్పల్లి గ్రామం నుండి పెద్దవాగులోకి వెళ్లే నాలా సంవత్సరం క్రితం 12 ఫీట్లు ఉండగా దానిని మింగి ఇప్పుడు కేవలం నాలుగు ఫీట్లకు కుదుర్చారు. అనేక వార్తా పత్రికల్లో మండలంలోని అనేక వెంచర్లలో నాళాలు కబ్జాకు గురైతే ఇరిగేషన్ అధికారులు మాత్రం మాకేం సంబంధం లేనట్టు మౌనంగా ఉన్నారు. వివరణ కోసం ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తని పరిస్థితి.

**నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి**

నామమాత్రంగా పనిచేస్తున్న పంచాయతీ అధికారులపై, ఇరిగేషన్ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామాల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# నాగులపంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన సింధు ఆదర్శ్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : నాగులపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని రామ చంద్రపురంలోని రామచంద్ర రెడ్డి నగర్ కాలనీ లో గల శ్రీ నాగులమ్మ తల్లిగారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని నాగులమ్మ తల్లికి పూజలు అర్పించారు. స్థానిక భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పొరేటర్ గారు ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యం, ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులతో మమేకమై పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# అన్నదమ్ముల అక్కచెల్లెళ్ల అనుబంధం ,నాగుల పంచమి

వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండల అన్ని గ్రామాలలో స్త్రీలు నాగుల పంచమి ఎంతో సంబరంగా జరుపుకున్నారు. అన్నదమ్ములు అక్కచెల్లెళ్ల ఇంటికి వెళ్లి ,నూతన వస్త్రములు, కుడుకలు ఇచ్చి, కాళ్లు మొక్కి దీవెనలు పొందడం ఈ పండుగ సాంప్రదాయం. అన్నదమ్ములు ఇచ్చిన నూతన వస్త్రములను తావండిలో పెట్టి, ఇంటిలో ,గుడిలో పూజ చేసి, పుట్టలో పచ్చిపాలు పోసి , మొక్కులు తీర్చుకుంటారు. తాను, తన కుటుంబం, అన్నదమ్ములు ,అక్క చెల్లెళ్లు అందరూ బాగుండాలని నాగదేవతకు మొక్కుతారు. కొబ్బరి కాయ, పూలు, పేలాలు నాగ దేవతకు సమర్పి



స్తారు. తెలంగాణలో స్త్రీలు జరుపుకునే పండుగలలో ఇది ఒక పండుగ. ఈరోజు రైతులు నాగలి ,అరక తోలడం, చెట్లు నరకడం ,పనులు చేయరు. చీమ నుండి చతుర్ముఖ బ్రహ్మ వరకు, రాయిరప్ప ,చెట్టు చేమ ,వాగు వంక, నీరు నిప్పు, ఇలాంటి దైవాన్ని దర్శించే దివ్య సంస్కృతి మనది. సనాతన సాంప్రదాయం ప్రకారం ,పాము కూడా పరమాత్మ స్వరూపమే. ఈ పండుగ శ్రావణమాసంలో జరుపుకునే పండుగ, మరి ఇలాంటి పండుగలు ఎన్నో జరుపుకొని కుటుంబాలన్నీ కలిసి మెలిసి ఉండాలని ఆశిద్దాం.

# ఘనంగా సిత్లా భవాని పండుగ



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని బెక్కల్ గ్రామపంచాయతీ పరిధిలో గల శివాలి తండాలో బంజారా సాంప్రదాయంగా సీత్లా భవాని పండుగను బంజారా లు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు లకావత్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ సీత్లా అంటే ఏడుగురు దేవతలు అని అన్నారు. మేరామ, త్వాల్జ, సీత్ల, మంత్రల్, ఇండ్ల, ద్వాల్, అంగల్, కంకాలి, అనే పేర్లతో సిత్ల భవాని పిలుస్తారని అన్నారు. ప్రతి ఏడాది బంజారా సాంప్రదాయ పద్ధతిలో వారి యొక్క దుస్తుల్లో అమ్మవార్లకు నవధాన్యాలను ఉడకబెట్టి బెల్లంతో వండిన నైవేద్యాన్ని అమ్మవార్లకు చెల్లిస్తారని అన్నారు. గ్రామంలో పంటలు సమృద్ధిగా పండి పాడి పశువులన్నీ బాగుండాలని బంజారా లు అమ్మ వాళ్ళ దీవెనలతో మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దమనిషి లకావత్ హరిలార్ నాయక్, తండా నాయకులు రూప్లా నాయక్, కిషన్ నాయక్, రెడ్యానాయక్, రాజు నాయక్, భీమా నాయక్, రవి, నాగరాజు, సురేష్, సుమన్, శ్రీనివాస్, ప్రవీణ్, గణేష్, నరేష్, దేవేందర్, మహిళలు బంధువులు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ దృష్టికి వార్డు సమస్యలు : మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి

కొండాపూర్ మేజర్ న్యూస్ : 12వ వార్డులో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. 12వ వార్డు సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి పొన్న రాజేందర్ రెడ్డి తీసుకెళ్లగా మంగళవారం కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వార్డులో పర్యటించారు. 12వ వార్డులోని ప్రగతి నగర్, ద్వారక నగర్ , బృందావనం కాలనీలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. కాలనీ లోని రోడ్లను పరిశీలించారు. బృందావనం కాలనీ నుంచి దువ హాస్పిటల్ వరకు పెండింగ్ ఉన్న రోడ్డు పనులను %ఖఖీ×ణజ% నిధులు మంజూరు అయ్యాయని త్వరలో పనులు పూర్తి చేస్తామని కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రగతి నగర్, ద్వారక నగర్ కాలనీ రోడ్లు గుంతల ఉండగా మాజీ కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి కమీషనర్ దృష్టికి తీసుకొచ్చారు... సానుకూలంగా స్పందించిన కమిషనర్ పట్టణానికి సంబంధించి మున్సిపల్ నుంచి 8 కోట్ల వరకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని... ఆనిధులు మజూరు కాగానే మొదటి ప్రాధాన్యతగా ఈ రోడ్డు మంజూరు చేస్తామని కమిషనర్ తెలిపారు. వార్డు ప్రజల సమస్యలను పొన్న రాజేందర్ రెడ్డి



కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి ...వార్డుకు కమిషనర్ ను తీసుకొచ్చి వార్డు రోడ్డు సమస్యలను వివరించినందుకు వార్డు ప్రజలు పొన్న రాజేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు గోపాల్ రెడ్డి, దారం శ్రీనివాస్ , వెంకట్ రావు, శేఖర్ ,కొండ స్వామి , సిద్ధప్ప ప్రదీప్, సందీప్, దేవేందర్ కాలనీ వాసులు ఉన్నారు..

# మాజీ ఎమ్మెల్యే పరామర్శ



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొత్తపేట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుమ్మరి శంకరయ్య గారి తండ్రి కుమ్మరి సంగయ్య మరణించడంతో ఆయన భౌతిక కాయానికి మంగళవారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పూలమాలతో నివాళులర్పించి... ప్రగాఢ సాన-ుభూతి తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆయన వెంట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతుబంధు సురేష్ గౌడ్, కల్హేర్ మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, కల్హేర్ మాజీ ఎంపీపీ రాంసింగ్, మండల సీనియర్ నాయకులు సిద్ధ మాణిక్య రెడ్డి, ఎంపీటీసీ లు దత్తు, యాకుబ్..పట్లోళ్ల వెంకట్ రెడ్డి, బూత్కూరి సుభాష్, బెజగం అమర్, భూమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి అయిన ప్రభుత్వ పాఠశాలల ఆడిటింగ్

## : జిన్నారం ఇన్చార్జి ఎంఈఓ కుమారస్వామి

జిన్నారం మేజర్ న్యూస్:2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉమ్మడి మండలాలు జిన్నారం, గుమ్మడిదలలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఆడిటింగ్ ప్రక్రియను పటన్ చెరు ఎంఆర్సి కార్యాలయంలో పూర్తి చేయడం జరిగిందని జిన్నారం ఇన్చార్జి ఎంఈఓ కుమారస్వామి మంగళవారం తెలిపారు. జిన్నారంలోని 43, గుమ్మడిదల లోని 23 పాఠశాలలకు చెందిన హెడ్మాస్టర్లు తీసుకువచ్చిన క్యాష్ బుక్ లు, యూసీలు రికార్డులను ఆడిటర్లు రమేష్, దిలీప్, ప్రశాంత్, భాషా లు క్షుణ్ణంగా పరిశీలించి ఆడిటింగ్ పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిన్నారం ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ శైలజ, గుమ్మడిదల కోఆర్డినేటర్ భీమ్ హెచ్ఎంలు పాల్గొన్నారు.



# హత్య కేసును చేదించిన పోలీసులు

కొండాపూర్ మేజర్ న్యూస్ : 22.07.2025 నా కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామ శివారులో ప్రత్తి పొలాల మధ్యన బండ్లబాటలో కొండాపూర్ మండలం దొబ్బకుంట తాండాకు చెందిన మెగావత్ సురేష్, తండ్రి: నార్యా, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: కూలీ అను వ్యక్తిని, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తలపై కొట్టి చంపగా, ఇట్టి విషయంలో కొండాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, సంగారెడ్డి జిల్లా ఎస్పీ. డిఎస్పి పర్యవేక్షణలో, కొండాపూర్ సి.ఐ సుమన్ కుమార్ . ఎస్.ఐ సోమేశ్వరి . కానిస్టేబుల్లు అందరూ కలిసి చాకచక్యంగా కేసును చేదించి, నిందితులు అయిన సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ గ్రామం .మండలం చెందిన 1) నాయికోటి ఇక్బాల్, S/o గులాం సాహెబ్, వయస్సు: 34 సంవత్సరాలు, కులం: ముస్లిం, 2) మల్లం వీరేందర్, S/o మల్లం ప్రభు, వయస్సు: 25 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, 3) కూచబోయిన ఆంజనేయులు, S/o చంద్రయ్య, వయస్సు: 30 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, అను ముగ్గురిని ఈరోజు తేది. 29.07.2025 నాడు అరెస్టు చేసి, రిమాండ్ కు పంపినారు. ఇట్టి కేసును చాకచక్యంగా చేదించిన కొండాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి సంగారెడ్డి జిల్లా ఎస్పీ. డిఎస్పి అభినందించినారు.

# 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ కిషన్

## వార్డుల్లో తడి, పొడి చెత్త సేకరణ తనిఖీ చేసిన కమిషనర్

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ కిషన్ మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని పలు వార్డులలో తడి చెత్త, పొడి చెత్త తో పాటు స్వచ్ఛ ఆటోలో చెత్త తరలింపు కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు. ప్రణాళిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం జియో ట్యాగింగ్ కార్యక్రమాన్ని పరిశీలించి చేపడుతున్న వివరాల నమోదును పర్యవేక్షించారు. వివరాల కోసం వచ్చే అధికారుల బృందానికి ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలని మున్సిపల్ ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, స్థానికులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.




# హత్యకు పాల్పడిన నిందితుల రిమాండ్

మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని మర్మాముల గ్రామపంచాయతీ పరిధిలోగల బంజర గ్రామంలో సోమవారం అత్తను కత్తితో నరికి హత్య చేసిన అల్లుడు జక్కుల మహేష్ తన తమ్ముడు జక్కుల హరీష్ లను అరెస్టు చేసి మంగళవారం జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు హుస్నాబాద్ ఏసిపి సదానందం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జక్కుల మహేష్ అనే వ్యక్తి తన అత్త వజ్రమ్మ తన భార్యతో కాపురం చేయనివ్వడం లేదని తన భార్య కాపురానికి రావడం లేదని అనుమానంతో జక్కుల మహేష్ అతని తమ్ముడు జక్కుల హరీష్ అత్తను చంపితే కాపురం మంచిగా చేసుకోవచ్చని నిర్ణయించుకొని ఇద్దరు కలిసి కమ్మ కత్తి తీసుకొని తన అత్తగారి గ్రామానికి వెళ్లినట్లు తెలిపారు. గ్రామానికి వెళ్లిన మహేష్ హరీష్ అత్తతో మాట్లాడినట్టు నమ్మించి కత్తితో నరికినట్లు తెలిపారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన వజ్రమ్మ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. హత్యకు పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కుటుంబాలలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. కుటుంబ సభ్యులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. క్షణికావేశంలో ఎలాంటి దాడులు చేయడం మంచి పద్ధతి కాదని సూచించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ ఎల్ శ్రీను, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, కానిస్టేబుల్ రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మల్లంపేటలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

పాపన్నపేట, మేజర్ న్యూస్ : రైతులతో పాటు అన్ని వర్గాల వారికి వివిధ రకాల రుణ సౌకర్యం కల్పిస్తున్నామని పాపన్నపేట డిసిసిబి బ్యాంక్ మేనేజర్ జాదవ్ కిషన్ పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని మల్లంపేటలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకుల నుండి తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లిస్తే కలిగే లాభాలపై వివరించారు. .. అదే విధంగా మహిళ సంఘాలకు 20లక్షల రుణాలు అందజేసినట్లు వెల్లడించారు. బంగారు ఆభరణాలపై ఇతర బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీకే ఋణం అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా తమ బ్యాంకులో రైతులకు అన్ని రకాల లోన్లతో పాటు విద్యార్థులకు స్వదేశీ,విదేశీ విద్య,వాహన ఋణాలు, అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే తమ బ్యాంకులో లాకర్ సౌకర్యం కూడా ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాపురెడ్డి, సాయినాథ్ రావు, బ్యాంకు సిబ్బంది నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న : నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నర్సాపూర్ పట్టణంలో నమస్తే నర్సాపూర్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలోగల 15, 7,8,3 వార్డులలో ఆయన పర్యటించి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకుగాను ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతేగాక ఆయా అవార్డుల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను ఆయన పరిశీలించారు. నమస్తే కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను నాణ్యతగా చేయాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఆవుల రాజిరెడ్డి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని ప్రతి స్పందన ఇచ్చే నమస్తే నర్సాపూర్ కార్యక్రమం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మాచునూరి రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రాల మల్లేశం కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్త సురేష్ నాయక్ రవిశంకర్ హబీబ్ ఖాన్ కుమ్మరి నాగేష్ సురేందర్ కృపాచారి ఇలియాస్ ఖాన్ అజ్మత్ రషీద్ మున్ను పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.





# సమస్య పరిష్కారానికి ఏకమైన గ్రామస్తులు

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రం నుండి ముస్త్యాల గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న చిన్న వాగు పై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారడంతో మద్దూరు గ్రామ వాట్సాప్ గ్రూప్ ద్వారా గ్రామస్తులు ఏకమై చందాలు సమకూర్చుకొని మంగళవారం వాగు బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలను పూడ్చి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వాగుపై ఏర్పడిన గుంతలతో ఎన్నో వాహన ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన అధికారులు తమకేం పట్టనట్టుగా నిర్లక్ష్యం వహించడంతో మద్దూరు గ్రామస్తులందరూ వాట్సాప్ గ్రూప్ ద్వారా చందాలు సమకూర్చుకొని ప్రమాదాల నివారణకై గుంతలను పూడ్చడం జరిగిందని అన్నారు. గతంలో వాట్సాప్ గ్రూప్ ద్వారా గ్రామంలో ఏర్పడిన సమస్యలను కూడా పరిష్కరించుకోవడం జరిగిందని అన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం సహకరించిన వాట్సాప్ గ్రూప్ సభ్యులు గ్రామస్తులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మధుసూదన్ రెడ్డి, షౌకత్ అలీ, రాచకొండ సాయిలు, బూరుగు నరసింహులు గౌడ్, బోయిని మనోహర్, మజీద్ కమిటీ చైర్మన్ షకీల్, ముంతాజ్, గ్రామ రేషన్ డీలర్లు కరీం, బాలకృష్ణ, గ్రామస్తులు మౌలానా, బియబాని, ఆజాద్, ప్రభాకర్, బొప్పే నాగయ్య, బోయిని పవన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నాగుల పంచమి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : శ్రావణ మాసం అందులో నాగుల పంచమి కావడంతోపాటు శ్రావణ మంగళవారం పెద్దశంకరంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా మహిళలు అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం ఆలయాల్లోని నాగదేవత విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేయడంతోపాటు ఇంట్లో బెల్లం, బియ్యం పిండివంటలతో తయారు చేసిన నాగేంద్రుడి ప్రతిమలకు పాలుపోసి మొక్కు తీర్చుకున్నారు. మమ్మల్ని కరుణించి సమస్త దోషాలు తొలగించమంటూ మహిళలు గ్రామ పొలిమెరల్లోని పుట్టల్లో పాలుపోసి ప్రదక్షిణలు చేశారు. మహిళలు ఉదయమే లేచి నూతన వస్త్రాలు ధరించి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక పూజలుచేశారు. అనంతరం ఆయా గృహాల్లో మహిళలు తన ఆడపడుచులతో కండ్లు కడిగిపించుకున్నారు. పెద్దశంకరంపేటలో పుట్టవద్ద పాలు పోస్తున్న మహిళలు.

# వట్టిపల్లి పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ పరితోష్ పంకజ్,ఐపీఎస్



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ను, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ గారు ఆకస్మికంగా తనిఖీ చేసినారు. పెండింగ్ కేసులు స్టేషన్ రికార్డులు పరిశీలించినారు. విజిబుల్ పోలింగ్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. బెట్టింగ్స్, ఆన్లైన్ మోసాల గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జూదము నిషేదించాలన్నారు. ప్రతి ఫిర్యాదును క్లుప్తంగా పరిశీలించి విచారణ చేపట్టాలన్నారు. డయాల్ 100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలన్నారు. అధికారులు, సిబ్బంది స్టేషన్ హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలన్నారు. సీసీ కెమెరాల ద్వారా, ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, పెద్ద దుకాణాలు, దవఖానాలు, పెట్రోల్ పంపులు ,పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా యాజమాన్యాలకు సూచించాలన్నారు. స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ,ఎస్ఐ, ఏఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాదులో సంస్థాగత నిర్మాణం స్థానిక ఎన్నికలపై

## నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : ఉమ్మడి మెదక్ జిల్లా నాయకత్వంతో పార్టీ సంస్థాగత నిర్మాణం, ఎన్నికలపై మంగళవారం హైదరాబాదులో నిర్వహించిన సమావేశంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొనగా ఈ సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, టీపీసీసీ మెదక్ ఇంచార్జ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,టీపీసీసీ ఇంచార్జ్ వైస్ ప్రెసిడెంట్ నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్,రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయి కుమార్,మాజీ జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్ల వరప్రసాద్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, స్థానిక సంస్థల ఎన్నికలు, ఇతర నామినేటెడ్ పదవులపై చర్చించడం జరిగింది. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి, కష్టకాలంలో జెండా మోసిన వారికి, నమ్ముకుని కొత్తగా పార్టీలో చేరిన వారికి ఎవ్వరికీ అన్యాయం జరగకుండా. అందరికీ సామాజిక న్యాయం పాటించి జిల్లా,మండల,గ్రామ కమిటీలు పూర్తి స్థాయి నివేదికను తయారు చేయడం జరిగింది. అంతేగాక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లి వివరించాలని కాంగ్రెస్ జాతీయ నాయకులు సూచించారని ఆంజనేయులు గౌడ్ తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వార కాంగ్రెస్ పార్టీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ముందుకు నడుస్తుందన్న విశ్వాసం ఆంజనేయులు గౌడ్ వ్యక్తం చేశారు.

# మెదక్ జిల్లాలో సమాచార హక్కు చట్టం పటిష్ఠంగా అమలు

**● జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చొరవ అభినందనీయం. ● రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కితాబు. ● ప్రజలకు పారదర్శకత జవాబుదారీతనం ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలి.**

**● పౌర సమాచార అధికారుల అవగాహన సదస్సులో రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అధికారులకు సూచనలు.**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ప్రజలకు పారదర్శకత జవాబుదారీతనం తో కూడిన చట్టంలో నిబంధనలకు లోబడి ఖచ్చితమైన సమాచారం అందించి ప్రజలకు ప్రభుత్వానికి పౌర సమాచార అధికారులు వారధిగా నిలవాలి అని పౌర సమాచార అధికారుల అవగాహన సదస్సులో రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.మంగళవారం మెదక్ జిల్లా సమాచార హక్కు చట్టం కమిషనర్లు పర్యటన నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో పౌర సమాచార అధికారులతో ఆర్టిఐ యాక్ట్ అమలు చేయు విధి విధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్ట నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.మెదక్ జిల్లాకు చేరుకున్న రాష్ట్ర





ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఇతర కమిషనర్లు. పీవీ శ్రీనివాస్ , బోరెడ్డి ,అయోధ్య రెడ్డి, మోసిన్ పర్వీన్, వైష్ణవి మేర్ల, దేశాల భూపాల్ రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూల బొకేతో స్వాగతం పలికారు,

అనంతరం చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ గౌరవ వందన స్వీకరించి, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. తదుపరి ప్రజావాణి హాలులో పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సుకు ఇతర కమిషనర్లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్లుగా బాధ్యతలు చేపట్టి మొదటిగా మెదక్ జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ శాఖల అధికారులు చూపించిన చొరవ

హర్షించదగ్గ విషయం అన్నారు మెదక్ జిల్లాలో ఆర్టిఐ యాక్ట్ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు ,నిధుల వినియోగం ,అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు.సెక్షన్లు, సబ్ సెక్షన్లపై క్షుణ్ణంగా చదివి పౌర సమాచార అధికారులు సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన ఉందన్నారు

రాష్ట్రంలో ఉన్న29 ప్రభుత్వ శాఖలలో 15 శాఖలలో ఏం కేసులు లేకపోవడం హర్షించ దగ్గ విషయంగా పేర్కొన్నారు.136 దేశాలలో ఆర్టిఏ యాక్ట్ అమలులో ఉందన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారుతనం ఎంత అవసరమో పారదర్శకత అంతే అవసరమని ఆర్టి.ఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారితనం పారదర్శకత సార్థకత స్థాయికి వెళ్తాయని చెప్పారు.

గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషన్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషన్ దగ్గర పెండింగ్లో ఉన్నాయ ని తెలిపారు ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల వద్ద సిటిజన్ షాట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.సహేతుక కారణాలు చూపించకుండా ఆర్టిఐ ఆక్ట్ దరఖాస్తులను తిరస్కరించకూడదని చెప్పారు.సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అందరూ బాధ్యతగా తీసుకొని వీలైనంత తొందరగా సమాచారం ప్రజలకు అందించాలన్నారు

రాబోవు ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తులు ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని చెప్పారు. రెండు నెలల్లో 30 శాఖల కేసులకు పూర్తిగా పరిష్కరించి జీరో కేసులు ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. 11 జిల్లాలను ఎంపిక చేసుకుని సమాచార హక్కు చట్టం ద్వారా పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించి చట్టంలోని సెక్షన్లు, పూర్తిగా వివరిస్తున్నామన్నారు ద్వారా కేసులను పూర్తిగా పరిష్కరించవచ్చన్నారు. అందరికీ సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు 22 జిల్లాల్లో 17 శాఖలు వచ్చే మార్చి లోపు అన్ని కేసులకు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చూస్తామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు జవాబు దారి తనం పెంచడంలో అవగాహన సదస్సు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్ఠంగా అమలయ్యే విధంగా అధికారులకు పలు ఆదేశాలిస్తూ సమావేశాలు నిర్వహిస్తూ

శాఖల పూర్తి నిబంధనలను అనుసరిస్తూ ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు.అంతకుముందు మిగతా పౌర సమాచార కమిషనర్లు సమాచార హక్కు చట్టంపై నియమ నిబంధనలను పౌర సమాచార అధికారులకు సుదీర్ఘంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూఫ్రాన్ జయచంద్రారెడ్డి, జిల్లాలోని వివిధ శాఖల పౌర సమాచార అధికారులు, పోలీస్ యంత్రాంగం, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# యదేచ్ఛగా అక్రమ మట్టి దందా

**-టిప్పర్ల రాకపోకలతో భయాందోళనకు గురవుతున్న ఆయా గ్రామాల ప్రజలు**

సిద్దిపేటరూరల్, మేజర్ న్యూస్: యదేచ్ఛగా వెంచర్లకు అక్రమంగా టిప్పర్లతో మట్టి తరలింపు రూరల్ మండలంలో కొనసాగుతుంది. మండల పరిధిలోని రావురరూకుల గ్రామ శివారు భూములలో ఈ వ్యవహారం నిత్యం కొనసాగుతూనే ఉంది. దీంతో చిన్నగుండవెల్లి, రావురుకుల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ ల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతుండగా, సొంత పట్టగలిగిన భూముల నుండి కూడా మట్టి తవ్వకాలు చేపట్టాలంటే వాటికి సంబంధించిన అధికారుల నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ వాటిని బేఖాతరు చేస్తూ, అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొంతమంది వ్యాపారస్తులు యదేచ్ఛగా ఎర్రమట్టిని సిద్దిపేట నూతన వెంచర్లకు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మండలంలో జరుగుతున్న మట్టి దందా పై మైనింగ్, పోలీస్, రెవెన్యూ విభాగాల అధికారులు ఆరా తీస్తున్నట్టుగా పైకి చెబుతున్నా లోలోన మాత్రం వీరి అనుమతులతోనే యదేచ్ఛగా ఈ దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. లేకపోతే అడ్డు అదుపు లేకుండా, విచ్చలవిడిగా మట్టిని వ్యాపారాలు ఎలా తరలిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి అక్రమ మట్టి దందా పై సంబంధిత విభాగాల అధికారులు అందరూ దృష్టి సారించి కట్టడి చేయాలని, పలువురు అంటున్నారు.



# పేకాట స్థావరం పై దాడి 8 మంది అరెస్ట్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో పేకాట స్థావరాలపై పోలీసులు దాడి చేసి ఎనిమిది అందిపై కేసు నమోదు చేసినట్టు సిఐ వెంకటేష్ తెలిపారు. వారి నుండి 8 సెల్ ఫోన్లు నాలుగు బైక్లు ఒక ఆటో 3,500 నగదు పట్టుబడినట్టు తెలిపారు .

# ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ బాధ్యత

**వైద్యాధికారులు వైద్య సిబ్బందిదే**

**-పోతంశెట్టిపల్లి సబ్ స్టేషన్ ద్వారా నిరంతరాయ విద్యుత్**

**-కొల్చారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోతంశెట్టిపల్లి సబ్ స్టేషన్ పరిశీలించిన కలెక్టర్**





కొల్చారం మేజర్ న్యూస్ సూర్య : కుల్చారం మండలం విస్తృత తనిఖీలు నిర్వహించిన జిల్లా పాలనాధికారి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వైద్య సిబ్బంది దేనని పోతంశెట్టిపల్లి సబ్ స్టేషన్ ద్వారా నిరంతరాయ విద్యుత్ అందుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. మంగళవారం కుల్చారం మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోతంశెట్టిపల్లి సబ్ స్టేషన్ను కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా కుల్చారం పీ.హెచ్.సీని సందర్శించిన కలెక్టర్, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ , ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సీబీపీ, షుగర్, రక్తపోటు తదితర వ్యాధుల నిర్ధారణ కోసం సగటున ప్రతిరోజు ఎన్ని రక్తపరీకలు జరుపుతున్నారు, వాటి ఫలితాలను ఎలా తెలియజేస్తున్నారని ప్రశ్నించారు. రక్త పరీక్షల నిర్వహణ వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ప్రభుత్వ బడులు, వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించే సమయంలో పిల్లల రక్త నమూనాలను సైతం సేకరించాలని, పీ.హెచ్.సీలలో పరీక్షలు జరిపి వాటి ఫలితాల ఆధారంగా అవసరమైన విద్యార్థులకు మెరుగైన చికిత్సలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, పాముకాటు మందు, ఇతర అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం కలెక్టర్ పోతం శెట్టిపల్లి సబ్ స్టేషన్ ను పరిశీలించి సబ్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా విధానాన్ని సంబంధిత అధికారుల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరాయ విద్యుత్ అందించడానికి పలు సూచన చేశారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు